

అన్ని రాష్ట్రాల్లోనూ ఇకపై పంచాయతీ సిటిజన్ చార్టర్

మన దగ్గర విజయవంతం

దేశంమొత్తం అనుసరించాలన్న కేంద్ర పంచాయతీరాజ్ శాఖ

జూలై 1నుంచి స్పెషల్‌డ్రైవ్

# దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్

గ్రామస్థాయిలో ఏ సేవకు ఎంత సమయం పడుతుందో స్పష్టంచేస్తూ తెలంగాణ ప్రభుత్వం సిటిజన్ చార్టర్‌ను తయారుచేసి అమలుచేస్తున్నది. దీని ద్వారా ప్రజలకు నిర్దేశించిన సమయంలో సేవలు అందుతున్నాయి. ప్రజల సమస్యలకూ సత్వర పరిష్కారం దొరుకుతున్నది. ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది.

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మరో విధానాన్ని దేశవ్యాప్తంగా అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. తెలంగాణ పంచాయతీల్లో అమలుచేస్తున్న సిటిజన్ చార్టర్ విధానాన్ని అన్నిరాష్ట్రాలు అనుసరించాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సూచించింది. ఇందుకోసం జూలై 1 నుంచి ఆగస్టు 15 దాకా ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. ఆగస్టు 15 కల్లా ప్రతి పంచాయతీలో సిటిజన్ చార్టర్ తయారుచేయాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల పంచాయతీ అధికారులకు జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్‌డీ) మంగళవారం ఆన్‌లైన్‌లో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. గ్రామస్థాయిలో

> మిగతా 2వ పేజీలో

Linked story

## దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్

> మొదటిపేజీ తరువాయి...

ఏ సేవకు ఎంత సమయం పడుతుందో స్పష్టంచేస్తూ తెలంగాణ ప్రభుత్వం సిటిజన్ చార్టర్‌ను తయారుచేసి అమలుచేస్తున్నది. దీని ద్వారా ప్రజలకు నిర్దేశించిన సమయంలో సేవలు అందుతున్నాయి. ప్రజల సమస్యలకూ సత్వర పరిష్కారం దొరుకుతున్నది. ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విధానంలో ప్రజలకు వారు ఎన్నుకున్న పాలకవర్గాలు, అధికారులు జవాబుదారీగా ఉంటారని, పారదర్శకంగా వ్యవహరిస్తారనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జూలై 1 నుంచి ఆగస్టు 15 వరకు ఓరియెంటేషన్ కార్యక్రమానికి ఆయా రాష్ట్రాల్లోని పంచాయతీ రాజ్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని ఎన్ఐఆర్‌డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్‌డీ రూపొందించిన ఫెసిలిటేటర్స్ ట్రైనింగ్ మాడ్యూల్స్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ సంయుక్త కార్యదర్శి ఆలోక్ ప్రేమ్‌నగర్, ఎన్ఐఆర్‌డీ డిప్యూటీ డైరెక్టర్ జనరల రాధిక రస్తోగి, ఎన్ఐఆర్‌డీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కతిరిసేన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పంచాయతీ రాజ్ ఇనిస్టిట్యూట్ ఓరియేంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం




రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : రాజేంద్రనగర్ సర్కిల్లోని రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ నేషనల్ ఇనిస్టిట్యూట్‌లో ఓరియేంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని డైరెక్టర్ జనరల్ నరేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిటిజన్ ఛార్టర్స్ పౌరులకు, పంచాయతీలకు మధ్య నమ్మకాన్ని పెంచుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా తయారు చేసిన ఫెసిలిటేటర్స్ ట్రైనింగ్ మాడ్యూల్‌ను విడుదల చేసి పంచుకున్నారు. మోడల్ సిటిజన్ ఛార్టర్‌ను రూపొందించడంలో, దాన్ని ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్రాలు, యూటీలకు సహాయం చేయడంలో ఎన్ఐఆర్‌డీపీఆర్ చేసిన కృషిని ఎంఓపీఆర్ జాయింట్ సెక్రటరీ అలోక్ ప్రేమ్‌నగర్ గుర్తించారు. ఈ ఆన్‌లైన్ శిక్షణలో మొత్తం 128 మంది నోడల్ అధికారులు, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగాల ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ సెంటర్ ఫర్ పంచాయతీ రాజ్, పీఆర్ నిపుణుడు, అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ కాతిరేసన్, సిటిజన్ చార్టర్ తయారీపై సాంకేతిక సమావేశాలను నిర్వహించారు.